REG No. M. 2185

REG No N 45

The First Telgu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H E H The Nizam's Dominions.

గోలకొండపత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును.

హైదరాబాదు–దక్కను

GOLKONDA PATRIKA.

HYDERABAD Dn.

సంపుటము ౫ | ప్రమోదూతనామ సంవత్సర జ్యేష్ఠ బ॥ ౧౪ బుధవారము 25–6–30 | సంచిక ౧౪

చిలియన్ నైట్రేట్.

చిలియన్ నైట్రేట్ నత్రజనిని స్వాభావిక స్థితిలో మొక్కలకు బాగుగా పనిచేయునట్టిది యున్నది

[illegible]

చిలియన్ నైట్రేటుయొక్క గుణములు:—

(౧) [illegible] (Potash) [illegible]

(౫) [illegible]

[illegible]

(Phosphate) [illegible]

[illegible]

[illegible]

యెరువులు	౧౫౦ పౌనుల పర్శేటు ఆఫ్ పొటాష్
	౧౫౦ „ సూపరు ఫాస్ఫేటు
	౧౫౦ మొదలు ౨౦౦ పౌనులవరకు చిలియన్ నైట్రేటు.

[illegible]

[illegible]

[illegible] ఉపయోగింపవలెను.

8 పౌనుల చిలియన్ నైట్రేటు

3 „ [illegible]

4 „ [illegible]

2 „ మ్యూరియేట్ ఆఫ్ పొటాష్

మొత్తము 12 పౌనులు

[illegible]

[illegible] 112 మొదలు 168 పౌనుల సూపరుఫాస్ఫేటును, [illegible] 60 పౌనుల చిలియన్ నైట్రేటును [illegible] 135 [illegible] 60 పౌనుల చిలియన్ నైట్రేటు [illegible]

[illegible] చిలియన్ నైట్రేటు [illegible]

[illegible] 112 పౌనుల సూపరు ఫాస్ఫేటు [illegible] 130 మొదలు 160 పౌనులు చిలియన్ నైట్రేటు, [illegible] 15 [illegible] 20 [illegible] 15 [illegible] చిలియన్ నైట్రేటు [illegible]

[illegible] చిలియన్ నైట్రేటు [illegible]

[illegible] చిలియన్ నైట్రేటు [illegible]

విలేఖకులు కావలెను.

[illegible] మా పత్రికకు [illegible] విలేఖకులు కావలెను. [illegible] తెలుపగలరు.

మేనేజరు
గోలకొండ పత్రిక
హైదరాబాదు దక్కన్

ఆంధ్ర దేశ వార్తలు

ఆంధ్రదేశమున సత్యాగ్రహసమరము.

౧౯౨౮ శే. ఆంధ్ర రాష్ట్రమంతటను ప్రయోగింపబడెను

నిర్బంధవిధానము ప్రచండరూపము దాల్చినది

శిక్షలకు మితియే లేదు

౨౦౦॥ కాం॥ కాం॥ సంఘము

ఆంధ్రదేశమునందలి రాష్ట్రీయ కాంగ్రెసు సంఘము ప్రభుత్వము వారిచే అక్రమసంఘముగా నిర్ణయింపబడినదని పత్రికావార్తలు తెలుపుచున్నవి.

కాకినాడ సత్యాగ్రహము

ఆంధ్రరాష్ట్రములోని కోస్తాప్రాంతమున కాకినాడ యందు సత్యాగ్రహ ఉద్యమమును ౧౯౨౮ శాసనము ప్రయోగింపబడిన వారములోనే ఇచ్చటి స్థానికుల విరోధము, సత్యాగ్రహ సంఘము అక్రమ మని చేయబడినదని తెలియుచున్నది.

శ్రీమతి ఉయాలి మాణిక్యమ్మగారు అరెస్టు గావింపబడి శిక్షింపబడిరి

శ్రీయుత [illegible] గారి భార్య శ్రీమతి [illegible] మాణిక్యమ్మగారు అరెస్టు చేయబడి శిక్షింపబడిరి. [illegible] సత్యాగ్రహ సమరమున [illegible] తెలియుచున్నది.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుని ప్రకటన

ఖద్దరు మొదలగు [illegible] వృత్తి మానల్పడెను

[illegible] ప్రకటన గావించియున్నారు.

ఆంధ్రదేశమునందలి కాంగ్రెసు ప్రచారసంఘముల [illegible] ఖద్దరు [illegible] విదేశవస్త్ర బహిష్కారమును [illegible] కాంగ్రెసు [illegible] ప్రోత్సహింపబడెను.

[illegible] పాటలు [illegible] ప్రయత్నము [illegible] తెలియ చేయబడెను.

ప్రభుత్వము [illegible] కాంగ్రెసు [illegible] ప్రభుత్వము [illegible] నిషేధింపబడెను.

స్వదేశీ వస్త్ర బహిష్కారోద్యమము [illegible] స్వరాజ్యోద్యమ [illegible] సహాయపడుచున్నారు.

గాంధిటోపి నిషేధము

గుంటూరులో తెల్లటోపీలు కనబడరాదు

గుంటూరులో గాంధి టోపీలెవ్వరును కనబడరాదని [illegible] కొత్త ప్రకటనను ప్రకటించెనని "ఆంధ్రపత్రిక" తెలుపుచున్నది.

నెల్లూరు స్త్రీలు

శ్రీకృష్ణ జన్మస్థానమునకు వెళ్లెదరు

శ్రీమతులు [illegible] వెంకటేశ్వరమ్మ [illegible] కనకమ్మ [illegible] శేషమ్మ, శంకరమ్మ మరి ఇద్దరు స్త్రీ [illegible] అరెస్టు చేయబడిరి.

భారతదేశపు భావి పరిణామము

సైమన్ సప్తకమువారి సూచనలు

బర్మారాష్ట్రము వేరుచేయవలెను

బాధ్యతాయుత ప్రభుత్వము కలలోని వార్త

నిన్నటి [illegible] భారతదేశపు భవిష్యత్తును నిర్ణయించు సైమన్ సప్తకముల రిపోర్టు రెండవభాగము ప్రకటింపబడినది. ఈ గ్రంథము [illegible] పేజీలు కలిగి [illegible] భాగములలో విభజింపబడినది

ఇన్ని పేజీలుగల గ్రంథమును సవిస్తరముగా పాఠకులకందజేయ అలవ్యమగును కాని కొన్ని ముఖ్య విషయముల సంగ్రహముగ తెలుపుచున్నాము. రాబోవు సంచికలో [illegible] ప్రకటింపగలమని తెలుపుచున్నాము

౧ [illegible] హిందూదేశము నుండి వేరుగా నుండు [illegible] కావున బర్మారాష్ట్రము హిందూదేశము నుండి వేరుచేయవలయును.

౨ లీ కమిషన్ వారి సూచనల ప్రకారము సర్వీసు కమ్యూను (ఐ. సి. యస్) ఇదివరకున్నట్లే యుండవలయును.

౩. బ్రిటిషు హిందూదేశ [illegible], దేశీయ సంస్థానములు [illegible] సమస్య [illegible] ఏర్పాటు [illegible] జరుగవలయును

౪. ౨౦ వ ఆగస్టు ౧౯౧౭ వ సంవత్సరమున బ్రిటిషు ప్రభుత్వమువారు భారతదేశము పట్ల గావించిన ప్రకటన ముఖ్యమైనది గావున అందలి సూచనల ప్రకారమే భారతదేశము మెల్లమెల్లగా [illegible] పొందవలయును.

౫ భారతదేశ [illegible] సంయుక్త మహాసభ (Federal Assembly) [illegible]

౬ [illegible] కొన్ని స్థలములు ప్రత్యేకింప బడవలసియుండును.

౭. [illegible] ప్రత్యేక స్థలముల ప్రత్యేకింప బడవలసిన (Reserve seats) [illegible]

౮. అహిందువులకు [illegible] ప్రత్యేక ప్రాతినిధ్య ముండవలయును.

౯. [illegible] గవలయును.

౧౦ ప్రాంతీయ [illegible] జాతీయ పత్రికలను కొన్ని [illegible] ప్రభుత్వము [illegible].

౧౧. హిందూదేశము బ్రిటిషు దేశము [illegible] సంబంధముకలను కొత్త హిందూదేశమును రక్షించు భారము బ్రిటిషువారిపై కలదు [illegible] బ్రిటిషువారి హస్తములందే యుండవలయును,

౧౨. ప్రభుత్వమునకు పన్నులు [illegible] వచ్చుచున్నది. కాన పన్నులను హెచ్చించి [illegible] యుండును.

౧౩. [illegible] కేంద్రప్రభుత్వము [illegible] అప్పుడేగాని [illegible] అనుకూలముగా నుండవు.

౧౪. [illegible] అఫ్ స్టేట్ [illegible] అనుజ్ఞల తీసికొనుచుండవలయును.

బెజవాడలో జాతీయ పతాకము

నిషేధపుటుత్తరవు అమలునకువచ్చెను

బెజవాడ మ్యునిసిపల్ [illegible] ప్రతిపాదించ [illegible] అనుమతియ్యవలెను [illegible] నిచ్చుమందు వలన ౧౯౨౮ శాసనము అమలులోకి తేబడెను జాతీయ పతాకము [illegible] ఉత్తరవు జారీ చేయబడెను.

నేడుచేరిన వార్తలు

రౌండుటేబిల్ సభ

రౌండుటేబిల్ సమావేశమునకు వెడలెడు ప్రతినిధుల నామములు రెండు మూడు రోజులలో ప్రకటింప బడునని తెలియుచున్నది.

దేశీయరాజుల సమావేశము

రౌండుటేబిల్ సమావేశమునకు [illegible] భారతదేశ దేశీయసంస్థాన రాజులను [illegible] మైసూరు [illegible] తెలుపుచున్నారు.

నిజాంరాష్ట్ర పరిస్థితులు

ఔరంగాబాదు రాయచూరు వరంగల్లు మున్నగు ప్రాంతములకు (నిజాంరాష్ట్ర) [illegible] ప్రాంత పత్యాగ్రహులు [illegible] చేయుటకు [illegible] వ్యక్తపడు చున్నది.

శ్రీ॥ శే॥ ధర్మభిక్షుగారు

లక్నో:— పండిత ధర్మభిక్షుగారు 2౧ వ జూలై నాడు కీర్తిశేషులైరి.

సమకాలి కాభిప్రాయము.

గుంటూరు గాంధిటోపీల నిషేధము

గాంధిటోపీలను ధరించెడి వారిమీద బాధింపబడరని, గుంటూరు కలెక్టరుగారు [illegible] చెప్పుటచే, పరిస్థితులు చక్కబడునని తలచియుంటిమి, కాని వెంటనే గాంధిటోపీలను గుంటూరునందును [illegible] ఉత్తరవు జేయుట, ఎట్టివారికయినను ఆశ్చర్యము కలిగింపక మానదు, పోలా [illegible] గాంధిటోపీలు నిషేధింపబడెననువార్తలను [illegible] గాంధిటోపీలు [illegible] గుంటూరునందు [illegible] నిషేధింప బడినది. ఆంధ్రదేశమునందు [illegible] గాంధిటోపీలధారణము [illegible] ఇట్టి [illegible] ప్రజలకున్న స్వాతంత్ర్యమునకీ [illegible] రక్షణ [illegible] ఇంకను ఎట్టి నిర్బంధములు [illegible] చెప్పలేకున్నది. (ఆంధ్ర)

గోలకొండ పత్రిక
ప్రమోదూతనామ సంవత్సర జ్యేష్ఠ బ॥ ౧౪
బుధవారము

విద్యార్థి వేతనముల కమిటీ

మన రాజ్యాంగశాఖా మంత్రులగు అలీజనాబ్ నవాబ్ మెహదీ యార్ జంగ్ బహద్దరుగారు పై కమిటీలో సభ్యులుగ చేర్పడినను వార్త దేశీయులందు సమాధానమును అతను పురికొల్ప కలుగునని శ్రీ నవాబుసాహెబుగారి స్వభావము నెఱిగిన మాకు కొంత విశ్వాసము కలుగుచున్నది. విద్యార్థివేతనముల కమిటీయందు సభాసదత్వమునకు అంత గొప్ప ప్రాముఖ్యతయు యని మా పాఠకులకు సంశయము కలుగవచ్చును. దానికి ప్రత్యుత్తరమేమనగా నిజముగనే ఈ కమిటీకి గొప్ప ప్రాముఖ్యత కలదు. దేశీయులకు యౌవనులందు ఉత్సాహము కలిగించి వారియందు ప్రభుత్వము వారి నిష్పాక్షిక వర్తనమును గూర్చి విశ్వాసమును స్థాపించు శక్తి ఈ కమిటీ కలదు. గడచిన రెండు సంవత్సరముల కాలములో గొప్ప జీతంవగల యూరోపు విద్యార్థి వేతనములను పొందినవారి పేర్లను, వారి కర్తకారులతో స్పష్టముగా కలిగియుండిన సంబంధములను పత్రికాముఖమున నంది వినవారికెంతయు నిరుత్సాహము కలిగినది. పైనాన్సు మంత్రిగారి కుమారుడు కుమారులకు చెరియొక స్కాలరుషిప్పు, కాలనిర్ణయమైనను లేకుండ వారి చదువు పూర్తియగువరకు దొరకుటయు, ఇటీవల ఉద్యోగము మానుకొనిన రాజ్యాంగ మంత్రిగారి (వారి పేరేల చెప్పవలయును?) పుత్రునకు మరొకటియు, ఇయ్యబడుట యిట్టి దేశీయులగు యువకులందు విచిత్రభావముల గలిగించును. మైసూరు వాస్తవ్యుడగు నొక యువకున కొకటియు, ఉత్తరహిందూస్థాన వాస్తవ్యుడగు మరియొక యువకున కొకటియు స్కాలరుషిప్పు ప్రసాదింపబడగా "దేశీయులకన్న పరదేశీయులే ప్రాతులా?" అని ఆశ్చర్యపడ్డారు! ప్రఖ్యాతుడగు జాగీర్దారుల కొమారునకు స్కాలరుషిప్పులు అను గ్రహించబడగా, స్వల్పద్రవ్యము పెట్టి కుమారుల చదివింపగల జాగీర్దారుల విషయములో నా ఇట్టి ఔదార్యము చూపవలసినదా?" అని ఎందఱో జనో మనస్సులలో కుళ్ళిరి! పైవానికంటెను విచిత్రములగు మఱికొన్ని యుదాహరణముల జూచి నలువురు మాటాడుకొనుచున్నవి కానివాని వివరము లిచ్చుట ప్రకటించుట మాకిష్టము లేదు. విద్యార్థులను చేసిన యుదాహరణములు చాలుపోయినవి. "యూరోపు విద్యార్థి వేతనములు పొందదగినవారు మొదట మంత్రుల కుమారులా? తరువాత ప్రభుత్వ కార్యదర్శులు, పిమ్మట నాజిములు, తరువాత సూబేదారులు, ఆపైన తాలూకుదారులు, పదింపడి తహసీలుదారులు, ఈ ప్రకారము గొప్పవారి పిల్లలకే ఇవి సంభవించుచుండునా? మిగిలినవేమైన నున్నచో, సంపన్నులగు జాగీర్దారు పుత్రులకో, పరదేశీయులకో ప్రసాదించబడుచుండునా? దీనికంతె మెప్పేమి?

ఇట్టి నిరాశ యువకులలో కలుగుట దేశమున కారోగ్యప్రదము కాదనియు, వివిధములగు అందో ళనములు ప్రబలుచున్న నవీనకాలమున శాంతిప్రియమగు మన రాజ్యమున యువకులందు-జాతి మత భేదములులేక అందరు యువకులందు-విద్యార్థి వేతనముల కమిటీవిషయమున అచంచల విశ్వాసము కలిగించు ఘనకార్యమును న్యాయబద్ధులగు క్రొత్త రాజ్యాంగ మంత్రిగారు నిర్వహింతురను నాశతో నీవిషయమున నింత వివరముగా సూచింప సాహసించితిమి. క్రొత్త రాజ్యాంగ మంత్రిగారి దృష్టికే కాక, ప్రభుత్వసభవారి దృష్టినికూడ మాసూచన లాకర్షించుగాక!

కీ. శే. గారు వేంకట్రామయ్య గారు

మిర్యాలగూడెము వర్తక సంఘాధ్యక్షులగు గారు వేంకటరామయ్యగారి మరణమువలన నిజాం రాష్ట్రాంధ్ర దేశములోని వైశ్య ప్రముఖులలో యొక ధైర్యశాలి ఒక దేశాభిమాని అస్తమించెనని చెప్పవలసియున్నది. వీరు గడచిన మూడు సంవత్సరములనుండి ఆంధ్రోద్యమమున మంచి శ్రద్ధను తీసికొని, దేశీయులందు గౌరవభావమును, దుశ్చరిత్రులగు ఉద్యోగసులందు భయమును స్థాపించిరి. నల్లగొండ, మిర్యాలగూడెము, జోగిపేటలందు జరిగిన మహాసభలందు వీరు ప్రకటించిన ధైర్యమును, స్పష్టతను ఆసభలలో నుండినవారు బాగుగ నెఱిగియేయుందురు. మిర్యాలగూడెము వర్తకసంఘమును ఒక ఆదర్శ వర్తక సంఘముగాజేసి, తాలూకాలోని ప్రతిగ్రామ వర్తక సంఘములను తమ సంఘముతో జతపరచుకొని వైశ్యులకు జవసత్వములు కలిగించిరి. వీరు కేంద్ర సంఘమునందు నల్లగొండ జిల్లాకు ప్రతినిధిగా జోగిపేటలో నెన్నుకొనబడి యుండిరి. ప్రమోదూత సంవత్సరమున నల్లగొండ జిల్లాయందు జరుగవలసి నసభలో వీరితోడ్పాటు అవసరముగ నుండిన ఈ సమయములో వీరు దివంగతులగుట మిగుల విచారకరము. వీరు సంఘసంస్కారమునందాసక్తి కలిగియుండిరి. వితంతూద్వాహము పట్ల తమ సానుభూతిని వీరు సభాముఖమున పలుమారు ప్రకటించియుండిరి. స్థానిక బాలికా పాఠశాల సభివృద్ధిపరుపవలెనని సదా తలచుచుండిరి. వీరిమరణము వైశ్య సంఘమునకేకాక ఆంధ్రులకు మొత్తముమీద నష్టదాయకము. మిర్యాలగూడెము వర్తకసంఘమువారు గారు వేంకటరామయ్యగారి నాదర్శముగగొని తమ సంఘబలమును వృద్ధిపరచుకొనెదరుగాక. వీరికుటుంబమునకు దేవుడు ఊరట ప్రసాదించెదరు గాక!

వీరు ఎన్నుకొనబడు అధ్యక్షుడు కీర్తిశేషుని మార్గము ననుసరింతురు గాక!

ఆచార్య ఇంద్రాగారి ఉపన్యాసము

ఢిల్లీ జూన్ ౧౬:— ఆచార్య ఇంద్రాగారు (స్వామిశ్రద్ధానందస్వామి కుమారుడు) చెరసాలనుండి విడుదలయై రాగానే సమావేశమైన ఢిల్లీనగరవాసుల వినతి పత్రమును సమర్పించిరి. శ్రీమతి పార్వతిదేవిగారు సభాధ్యక్షత వహించెను. వినతి పత్రమునకు ప్రత్యుత్తర మొసంగుచు శ్రీ ఆచార్యగారిట్లు చెప్పిరి. "ప్రస్తుత స్వాతంత్ర్య పోరాటములో మనకు జయము తప్పదు. ఈ మూడు మాసములలో దేశీయులయొక్క శక్తిసామర్థ్యములు ఆశ్చర్యకరమగు విధముగ పెంపునొందినవి.

పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రము

స్వాతంత్ర్య పోరాటమునందు పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రీయులయొనరిచిన మహాత్కృత్యములు అపూర్వమగు విధమున పాల్గొనిరి. కావున భారతదేశమునందలి హిందువులందరు పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్రము ప్రబల న్యాయమగు కోర్కెకు సహాయము గావింపవలెను

స్థానిక వార్తలు

అక్బర్ హైదరీ గారు

కాంగ్రెసు సత్యాగ్రహుల చూచిరి

వినాశము నొసగితమ స్వభావము ప్రకటించిరి

హైద్రాబాదు ఆర్థికశాఖా మంత్రులగు నవాబు సర్ అక్బర్ హైదర్నవాజ జంగు బహద్దర్ గారు బొంబాయి కాంగ్రెసు ఆస్పత్రియందలి గాయపడ్డ సత్యాగ్రహుల యెడ సానుభూతి చూపుట యేగాక, ఆస్పత్రికి కొంతధనము విరాళముగా నిచ్చిరనియు తెలియుచున్నది

హైద్రాబాదు వైశ్యమహా సభ

శ్రీ ప్రమోదూతనామ సం॥ జ్యేష్ఠ బ॥ ౩౦ గురువారము నకు సరియగు దీ॥ ౨౬ జూన్ ౧౯౩౦ సం॥ సికింద్రాబాదు మార్కెట్టు వీధిలోని జంషడ్ హాలునందు పగలు ౫ ఘంటలకు, శ్రీ శ్రీ శ్రీ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ గోవర్ధనమఠ జగద్గురు శంకరాచార్య శ్రీ శంకర పాత్కాకుల తీర్థ త్రిదండీ స్వాములవారి ఆధ్వర్య సభాధిపత్యమున నొక మహాసభ జరుగునట్లు యేర్పాటు చేయనైనది. ఇందు శాసనాకానము గూర్చి ప్రసంగములు గావించబడును.

లక్ష్మణరావుగారి వర్ధంతి

రేపు సాయంకాలము ౬ గంటలకు శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ మందిరమునందు సుప్రసిద్ధ రచయితలగు కీ. శే. కొమర్రాజు లక్ష్మణరావు గారి వర్ధంత్యుత్సవము జరుగును. స్థానిక వాఙ్మయవాసులగు శ్రీయుతులు సురవరము ప్రతాపరెడ్డి కోదాటి రామకృష్ణారావు గార్లును వేదాంతాచారి గార్లను ఉపన్యసింతురు.

మెనన్ గారు

హైద్రాబాదు సంస్థానము నుండి ఇంగ్లాండునందు విద్యనభ్యసించు విద్యార్థుల యోగక్షేమములను గమనించు నిమిత్తము నీటవర గారిస్థానే నిజాము కాలేజి ఇన్స్పెక్టరు మెనన్ గారు నియమింపబడెరి

"గులిస్తా" పత్రిక

నేటికి ఆరు సంవత్సరముల తరువాత స్థానిక అంగ్లేయ పత్రికయగు "గులిస్తా" జోరావర్మల్ మోతీలాల్ గారి సంపాదకత్వమున ప్రకటింపబడుచున్నది పత్రిక పూర్వ సంపాదకులు కె. సి. షేర్ మరణించి యుండిరి.

ఉపాధ్యాయుల మహాసభ

[illegible]

ప్రొఫెసర్ గారి రాజీనామా

ఉస్మానియా విద్యాలయ ప్రొఫెసరులగు బాబు మిర్జాగారి రాజీనామా అంగీకరింపబడినది.

కీర్తిశేషులైన గారు వెంకట్రామయ్య గారు

మిర్యాల గూడెములోని వర్తక సంఘాధ్యక్షులును కేంద్ర సంఘము నందు నల్లగొండ జిల్లా ప్రతినిధులలో నొకరును దేశాభిమానులగు గారు వెంకట్రామయ్య గారు ౧౭-౬-౩౦ తేది మంగళవారం రాత్రి ౧౦ గంటలకు అకాల మృత్యువువాత పడినందులకు కేంద్ర సంఘ పక్షము విచారము తెలుపుచున్నాము. గడచిన మూడు సంవత్సరముల బట్టి వ్యాపారులలో నున్న, యువకులకుతగిన కార్యోత్సాహమును ప్రకటించి యుండిరి, వీరు వైశ్యులలో నాయకమణియని చెప్పదగినవారు. వీరి మరణము వైశ్యులకేగాక నిజాము రాష్ట్రములోని ఆంధ్రులందరకును నష్టము కలిగిం చెనదనియేము భావించుచున్నాము పరమేశ్వరుడు వీరికాత్మశాంతి నొసగునుగాక.

ఇట్లు
సురవరము ప్రతాపరెడ్డి
ప్రధాన ఆంధ్రమహాసభ కార్యదర్శులు

హిందూదేశ వార్తలు

లాహోరు

ఇంటిమిడేషన్ చట్టము

లాహోరు అమృత సరము, రావల్పిండి, ముల్తాను పట్టణములపై ఇంటిమిడేషన్ చట్టము ప్రయోగింప బడినది. పలువురు దీని నుల్లంఘించ ప్రయత్నించుచున్నారు.

వేయిమంది సత్యాగ్రహులు

చెన్నపురి చెఱసాల యందున్నారు

భారతదేశ స్వాతంత్ర్య సమరమునందు తమచే కొద్ది సహాయము చేసిన మద్రాసు రాజధాని సత్యాగ్రహులు వేయి మందికి పైగా అచ్చటి చెఱసాల యందున్నారని చెన్నపురి పత్రికలవలన తెలియుచున్నది.

సైమనిరిపోర్టు-మహాత్ముడు

ఎఱ్ఱవాడ చెఱసాలయందున్న మహాత్మ గాంధిగారికి సైమనురిపోర్టు. రండవ భాగ మియ్యబడునని ..టైమ్సు పత్రికా" విలేఖరి వ్రాయుచున్నాడు.

సైమన్ రిపోర్టు

సైమను కమిషను వారి పదునేడు వేల కాపీలు ఒక్క పెట్టున అమ్ముడైనని అండను వార్తలు తెలుపుచున్నవి

సర్దార్ పటేలు

శ్రీయుత సర్దార్ వల్లభాయి పటేలుగారు ఈ నెల ౨౨ న తేదిని విడుదల గావింపబడునని బొంబాయినుండి ..హిందూ" పత్రికా విలేఖరి వ్రాయుచున్నాడు.

ఉన్నవ లక్ష్మీనారాయణ గారు

మాలపల్లి గ్రంథకర్తలును, సుప్రసిద్ధ జాతీయ వాదులును నగు ఉన్నవ లక్ష్మినారాయణ పంతులు గారు తిరుచనాపల్లి జైలుకు మార్చబడిరి.

విదేశీగుడ్డల దిగుమతి తగ్గినది

సీమగుడ్డలు జపానుగుడ్డలు చాలాతక్కువ దిగుమతియైనవి

జూను ౭ తేదిలో అంత్యమయ్యె రిపోర్టునుబట్టి కలకత్తాలో దిగుమతియైన విదేశిగుడ్డల లెక్క వివరములు యీక్రిందివిధముగాను న్నవి. ౧౯౨౯ సం॥ రములో ౬. ౨౦౨ వేల గజములు కోరాతానులు దిగుమతియయ్యెను కాని యీ సంవత్సరము ౨౦౬౦ గజములు మాత్రమే దిగుమతియయ్యెను

చలువచేసిన గుడ్డ గత సంవత్సరము ౧౭౩౨౧ వేల గజములు దిగుమతియయ్యెను, గాని యీ సంవత్సరము ౨౩౩ వేలగజములు దిగుమతి యయ్యెను

రంగుల గుడ్డలు [illegible] కాని గత సం॥ [illegible] యుండెను [illegible] తగ్గిపోయెను

మద్రాసు రేవులో మాత్రము కోరాతానుల దిగుమతి హెచ్చినది.

మోహన్లాల్ భట్ గారు

"నవజీవన్", ..యంగిండియా" పత్రికా ప్రచురణ కర్తయగు శ్రీయుత మోహనలాల్ భట్టుగారు ౩ నెలల కఠిన శిక్షకు పాత్రులైరి.

ఐదువందల సత్యాగ్రహులు

బెనారసు జైలునందున్నారు

ఇదివరకు బెనారసునందు ఐదు వందల సత్యాగ్రహులు అరెస్టు చేయబడి చెఱసాలయందుంచ బడిరని కాంగ్రెసు సంఘపు రిపోర్టులు తెలుపుచున్నవి.

రాంపూరు నవాబుగారు

తీవ్ర రోగబాధా పీడితులై, రాంపూరు నవాబుగారు గత శుక్రవారము నాడు పరలోకమున కేగిరి.

భారత కాంగ్రెసు

కార్యనంఘ సభ

సైమనుసంఘ నివేదికను చర్చించుటకు కార్యసంఘసభ జరుపుట లేదని మోతీలాలు నెహ్రూగారు తెలుపుట

ఇటీవలనే కార్యసంఘసభ జరిగియుండగా మరల నింతత్వరలోనే యీ సభ నేల జరుపుచున్నారని చాలమంది అడుగుచున్నారు. ఈసభలో సైమనుసంఘ నివేదికనుగూర్చి చర్చజరుగునని కొందరు ప్రకటించిరి. యిది యెంతమాత్రమును నిజముకాదు. దేశమునందలి స్థితిగతులనుబట్టియే కార్యసంఘ సభను తిరుచుగా జరుపవలసి వచ్చుచున్నది

సెన్సరుచేయుట

నాకు సంబంధించిన వార్తల నన్నిటిని ప్రభుత్వోద్యోగులు కఠినముగ సెన్సరు చేయుచున్నందున నాకేసమాచారము గూడ తెలియుటలేదు.

రౌ ండుటేబిలు సభ

రౌండుటేబిలు సభకు నాకాహ్వానము రాలేదు. నాకది బహుశా రాదు (కౌరాగృహము) మాత్రము రావచ్చును అని మోతీలాలుగారు నుడివిరి.

మైసూరు దివానుగారు ఖద్దరు

ధరించెదరు

శ్రీయుత కె టి భాష్యంగారు దివాను సర్ మీర్జాయిస్మాయిలు సాహేబుగారును ఖద్దరు ధరింపగోరుట

..మైసూరు సంస్థానమువారు ఖద్దరు నిర్మాణమునకు చాల ప్రోత్సాహము నిచ్చుచుండుట సంతోషప్రదమే యైనను కేవలము ఉపదేశమువలన కంటె అనుష్ఠానపూర్వక ఉపదేశ [illegible] ధికమగు ఫలితము కలుగుట నిశ్చయమగుటచే దివాను సాహేబుగారు స్వయముగా ఖద్దరుధరించి లక్షలకొలది మార్గదర్శకులు కాగోరెదను. అప్పుడు రక్షిత ప్రభుత్వోద్యోగులందరునుకూడ ఖద్దరు కట్టెదరు" అని శ్రీమాన్ కె. టి. భాష్యంగారు విన్నవించిరి.

..నే నటులనే చేసెదను. నాకు ఖద్దరుబట్టలను పంపవలెనని పరిశ్రామిక శాఖాధికారియగు డైరెక్టరును నే నిదివరకే అడిగితిని" అని దివానుగారనిరి.

..తామిట్లు సెలవిచ్చినందులకు నేను చాల సంతసించుచున్నాను. ఇటుపైని విదేశవస్త్రములను నెన్నడు ధరింపమని గూడా తాము ప్రమాణ మొనరింప గోరెదను అని భాష్యంగారు తెలిపిరి.

మనదేశమునకు కావలసిన ఖద్దరునంతను మన దేశమునందే తయారు చేయించు విషయమునందు దివానుకు కొంత యిబ్బంది కలదు అని దివానుగారనిరి.

ప్రకటన.

హాజరిముద్దాల మహక్మే అదాలతు మున్సిఫి సమస్తాన్ జటప్రోలు తా॥ ౧౦ అమర్దాదు సన్ ౧౩౩౯ ఫసలి

యిజ్రాసు

పండిత కే రామచంద్రరావు మున్సిఫి సమస్తాన్ జటప్రోలు ముస్తఖరకొల్లాపురం

[నెంబరు మొకద్దమా]

౨౨ సన్ ౧౩౩౯ ఫసలి

వాది. కొండూరు నాగిశెట్టి వ॥ వెంకటసుబ్బయ్య కులం కోమటి సా॥ పెంట్ల వెల్లి

ప్రతివాది. యీడిగెసుర గాని బాలయ్యవ బాలమ్మ సా॥ పెద్దమారూరు

దావా

రు ౧౬౭ల ౧౪ రూపాయిలు హాలీలు యిప్పించుటకు బనాం, సురుగాని బాలయ్య వ॥ వెంకటకులం యీడిగె వయున్సు సం॥ ౪౦ లుటేవనం సేద్యంవ మాముల సా॥ పెద్దమారూరు

పైదావాలో తా॥ ౩౦ అర్దిబేహేషు సన్ ౧౩౩౯ ఫసలి నీపైనమును కాబడి నీవునీ స్వగ్రామము వదలి రెండు సం॥ ములు కావచ్చెనని మరియు నీవుఇప్పుడెక్కడ యున్నసమాచారం తెలియదని నీ భార్యయగు బాలమ్మ వచ్చారిపల్ల తెలిపినది గనుక యిందు మూలకముగా తెలియపర్చడమేమన్నగా తా॥ ౨౫ మహారేవను సన్ ౧౩౩౯ ఫసలి రోజు అదివారము [౧౧] ఘంటలకు పేషీ నియమము చేయబడినది గనుక పై నియమించబడిన తేదీ లోపల హాజరు అయ్యి ప్రత్యుత్తర దావా చేసుకున వలసినది అట్లు హాజరు కాని పక్షమున న్యాయశాసన ప్రకారముచేర్చ బడును.

దస్తు.

దేశీయ మిల్లులు

భారత దేశములోని స్వదేశీస్థులచే నిర్మింపబడిన నూలు, బట్టలు తయారుచేయు యంత్రశాలలు

ఇవి ఖద్దరు తెయారుచేయవు

మద్రాసు

౧ శ్రీ సూర్యనారాయణ స్పిన్నింగు అండ్ వీవింగు మిల్సు లిమిటెడ్ పెదపలపాక తూ॥ గోదావరిజిల్లా

౨. సీతారాం స్పిన్నింగ్ అండు వీవింగుమిల్సు లిమిటెడ్. తియ్యూరు కొచ్చిన్

మధ్య పరగణాలు

౩. పి. బి. బన్సీలాల్ అబీర్ చంద్ స్పిన్నింగు అండ్ వీవింగుమిల్సు ఇంగన్‌ఘాట్, వార్ధా

౪. ఆర్. ఎస్. రేక్చంద్ మొహతా స్పిన్నింగ్ అండు వీవింగుమిల్సు-ఇంఘుంఘాటు వార్ధా,

౫. ది మాడల్ మిల్సు నాగపూరు సిటీ.

బెంగాల్

౬. ది కేసోరాం కాటన్ మిల్సు లిమిటెడు, ౧౩౪ కానింగుస్ట్రీటు కలకత్తా

౭. ది ఢాకేశ్వరి కాటన్ మిల్సు నారాయణగంజ్ బెంగాల్

౮. ది ప్రేమ్ స్పిన్నింగు అండు వీవింగ్ మిల్సు. కంపెని లిమిటెడు, ఉజ్జాని. బడౌన్ జిల్లా.

౯. ది బెంగాల్ లక్ష్మీ కాటన్ మిల్సు లిమిటెడు. ౨౫, పోలక్ స్ట్రీటు కలకత్తా

బీరారు

౧౦. ది అకోలా కాటన్ మిల్సు కంపెని లిమిటెడు అకోలా బీరారు.

బొంబాయి

౧౧ ది ఖరక్‌ఖంబ్ టెక్స్‌టైల్ మ్యానుఫ్యాక్చరింగు అహమ్మదాబాదు

౧౨.అహమ్మదాబాదు స్పిన్నింగు అండు వీవింగుమిల్సు కంపెని లిమిటెడు, షాహపూరు అహమ్మదాబాదు

౧౩. ది మొరార్జీ గోకల్‌దాస్ స్పిన్నింగు అండు వీవింగు మిల్లుకంపెని లిమిటెడు పరేల్ బొంబాయి

౧౪. ది బ్రోచ్ కాటన్ స్పిన్నింగు అండు వీవింగు కంపెని లిమిటెడు ఆగాఖాన్ బిల్డింగు, ఫోర్టు బొంబాయి

౧౫. గోవర్ధన్ స్పిన్నింగు అండు వీవింగు మిల్సు కంపెని లిమిటెడు, రైల్వేపూరా అహమ్మదాబాదు

౧౬. ది డిన్‌షా పెటిట్ మిల్ పరేల్ బొంబాయి

౧౭. బొంబె ఇండస్ట్రియల్ మిల్ కంపెని లిమిటెడు, బొంబాయి

౧౮. ది న్యూ మనిక్‌చౌక్ స్పిన్నింగు అండు వీవింగు కంపెని లిమిటెడు రైల్వేపూరా. అహమ్మదాబాదు

౧౯. ది అహమ్మదాబాదు జ్యూబిలీ స్పిన్నింగు మరియు మ్యాన్యుఫ్యాక్చరింగు కంపెని లిమిటెడు, రైల్వేపూరా అహమ్మదాబాదు.

20 ది. రాయపూర్ మాన్యుఫ్యాక్చరింగు కంపెని లిమిటెడు అహమ్మదాబాదు.

౨౧. ది ఆర్యోదయ స్పిన్నింగు మరియు వీవింగు కంపెని లిమిటెడు అహమ్మదాబాదు.

౨౨. అశోక మిల్సు లిమిటెడు అహమ్మదాబాదు.

౨౩ ది మనక్‌జీ పెటిట్ మిల్సు తార్‌దేవ్, బొంబాయి

బరోడా.

౨౪ ది న్యూబరోడా మిల్సు కంపెని లిమిటెడ్ గేట్ బరోడా.

౨౫ ది బరోడా స్పిన్నింగ్ మరియు వీవింగ్ కంపెని లిమిటెడు సౌందర్యాజా, బరోడా.

౨౬ ది మహారాజా మిల్సు కంపెని లిమిటెడు పద్రారోడు, బరోడా.

గ్వాలియర్

౨౭ ది జీ జాజీరావ్ కాటన్ మిల్సు లిమిటెడు గ్వాలియర్.

౨౮ ది మోతీలాల్ ఆగ్రా బొంబాయి స్పిన్నింగు మరియు వీవింగు మిల్సు కంపెని లిమిటెడ్ గ్వాలియరు.

ఇందూరు

౨౯ ది నందలాల్ భండారి మిల్సు లిమిటెడు ఇందూరు.

సంయుక్త పరగణాలు

౩౦ ది కాల్పీ స్పిన్నింగు మరియు వీవింగ్ మిల్సు మాహిజమంది.

౩౧ ది మొరదాబాదు స్పిన్నింగు మరియు వీవింగు మిల్సుకంపెని లిమిటెడు మొరదాబాదు.

౩౨ ది కాన్పూరు కాటన్ మిల్సు కాన్పూరు.

[జమీందారీ శైలి]

పీటర్ దిగ్రేటు రాజుగారి ఆగ్రహావేశ ఫలితము.

గాంధిమహాత్మునియొ ధ్యాత్మికగురువు, రష్యా విప్లవబీజము, మహాగ్రంధకర్త, ప్రవక్తయగు కౌంట్ ల్యోటాల్స్టాయి వంశీకులకు కౌంట్ బిరుదము సంక్రమించిన విచిత్రగాథను ఒక రష్యను పత్రిక యిట్లు వ్రాయుచున్నది. కౌంట్ అనగా ఒక గొప్ప పదవికి సమానము.

పహరా వాని వర్ణించడవిధేయత,

రష్యానుపాలించి, అభివృద్ధికి దెచ్చిన పీటర్ ది గ్రేటు (మహోన్నతుడైన పీటరు,) అను జారు (రష్యాదేశపు రాజు బిరుదము) రాజ్యకాలమున రాజాంతఃపుర ద్వారముదగ్గరకు, సంస్థానమునకు జెందిన ఒకానొక ప్రభువు వేగముగావచ్చి లోపలకి పోవలయునన్నాడు.

. వీలుపడదనే దానికి విచారిస్తున్నాను ,చిన్నతండ్రి' ఎవరినిగాని లోపలికి రానియవద్దని నాతో స్వయంగా ఆజ్ఞాపించినాడు." అని వాకిటికావలివాడు చెప్పినాడు.

"నేను రాజకోమారుణ్ణి"

పో వాదారికడ్డం నిలువకుండా, వాడేదు టాలస్టాయి, నేను సైనికుణ్ణి ఆజ్ఞల పాలించి తెలుసా తెలిసిందా" అని పహరావాడు గర్జించాడు.

రాజకొమారుడు కోపావేశంతో చేతనున్న గజ్జుకోలతో కొప వాని బాదినాడు. వాని మసులంతా నెత్తురు జోగినాయి.

"సరే సియిష్టంవచ్చినట్టు కొట్టు కొని, నీవు లోపలకి పోదేవు" అన్నాడు.

రాజకొమారుడు కొట్టుతూ ఇంకో కొట్టు గొట్టే సమయానకి ద్వారం తెరిచింది. పీటరు మహారాజుగారు ప్రత్యక్షమైనాడు.

"యీ కల్లంతంతా ఏంమిటి" అన్నాడు సైనికుడు సెల్యూటుచేశాడు. రాజకొమారుడు అవనతదేహుడై కథ చెప్పినాడు.

జారుఅన్నాడు "ఇతడు నీవు నాఆజ్ఞల పాలించినందులకు కొట్టినాడుకదా' సరి ఇది గోవాకిర్ర సికసిడీప్పెకో"

సమాన స్థునిగా జేయుట

"మహాప్రభో ...తేదు ... సైనికుడు ఇది తగదు" అన్నాడు రాజకొమారుడు.

"అయితే సరే వానిని నేను ఒక జనరల్ సైన్యాధిపతిగా జేసినా" అన్నాడు పీటరు.

"వీరికింత విక్కచ్చిగాఉండదజనము ప్రభో, నేను ప్రభువును అతడు కర్షకుడు" అని నేను కొన్నాడు.

"అట్లయితే వానిని కౌంట్ చేసినా" అని అంటూ పహరావానితట్టు తిరిగి "యిప్పుడు గాని, నీసమానస్థుడిని కొట్టుతున్నావు! నవవ శేమంజా క్రిందపడేట్టుగా కొట్టు,, అని ఆజ్ఞాపించినాడు.

సైనికుడు జారు ప్రచండాజ్ఞను పాలించినాడు మరుదినమే యీ పహరావాడు కౌంటుగా నియమింపబడి సైన్యాధిపతిగా ప్రకటింపబడినాడు.

వానిసంతతివాడు మహర్షి ల్యోయోటాల్స్టాయి యీ బిరుదమును వదలించుకొనుటకు తన శక్తులన్నిటి వినియోగించినాడు

,,జమీందారు"

పత్రికకు వుండలింపు

బి. ఇ. జయద్దాసు గుప్త గారి సంపాదకత్వము క్రింద వెలువడునొకపాదపత్రికను ప్రభుత్వము వారు ఉండవలెంచి నట్లుగా, బారిసాల్ వర్తకులు వ్రాసె పుటుచున్నవి.

విదేశవార్తలు

సైమనుద్వితీ యోపన్యాసము

భారత దేశ భావి ప్రభుత్వమును గూర్చి సర్ జాన్ సైమనుగారు తమ ద్వితీయోపన్యాసమును గావించెదరు. ఈ ప్రసంగము బ్రిటిషు సామ్రాజ్యమంతటను వినిపించు నటుల బ్రాడ్ కాస్టు చేయబడును.

పోలీసువారి మహాసభ

జూన్ 16 వ తేదివాడు ప్రధమ సామ్రాజ్య పోలీసు నాయకుల సభ అత్యంత జయప్రదముగా జరిగెను. ఇందు పోలీసువారలు తమకు కావలసిన విషయముల చర్చించిరి నేరాన్వేషణలో (Cirminal investi gation) పేరు గాంచిన పోలీసు అధికారులచే ప్రతి దినము ఉపన్యాసములు గావించబడెను

భారతదేశస్థితి

తి మనా పల్లిలోని నొక ప్రతికా రచయిత యగు ఎల్. ఎల్. సుబిలు సుందర దేశముగారికి కార్మిక పక్షీసు పను డెన్నరు బ్రాక్వేనాను ప్రస్తుత భారత దేశస్థితినిగూర్చి వ్రాసిన లేఖలోని ముఖ్య . గములు క్రింద కనబరచు చున్నారము.

పాలితజాతివారు స్వాతంత్ర్యమును బడయగోరుచు అందులకు ప్రయత్నించు చున్నప్పుడు పాలకజాతి ప్రభుత్వమువారు పాలితజాతివారికి తోడ్పడివారిని ప్రోత్సాహపరచి ప్రపంచ చరిత్రలో తొలిసారి నూతన ధర్మమును కలిగించి యితరజాతులకు మార్గదర్శకులగు దురనియేనే కాంచితిని ఏపద్ధతి నవలబించుటకు వారు ప్రమాణమొనరించియుండిరో దానిని కొనసాగించుటకు ఆయాసులకు పూర్వమే వారుమరి కొంతధైర్యముతో పనిచేసియుండినచో సమాధానమునకు ఆధారముచే నూరుటకు ఎక్కువ అవకాశము కలిగియుండెడిది. రౌండు టేబిల్ సమావేశములో అధినివేశ స్వాతంత్ర్యము అంగీకరింపబడును. అని బ్రిటిషు ప్రభుత్వము వారపుడు నిర్ధారణగా తెలిపి రాజకీయ ఖైదీలనందరిని విడుదలగావించి యుండినచో సమాధానము కుదిరియుండునదియే నేను నమ్మెదను కాని బ్రిటను భారత దేశములకు వైషమ్యము ప్రబలమైనచో భారతీయులకు స్వయం నిర్ణయాధికారమును స్వపరిపాల నాధికారమును కలవని వాదించునట్టివారు మాలో కొందరింకను మిగిలియుందురని మాత్రము భారతీయులు నమ్మియుండవచ్చును.

ఇండియా అండర్ సెక్రటరి సర్ షిడ్లెటు రుగారునియమింప బడిరి.

ఇండియా సెక్రెటరీ గారు. సర్ షిడ్లెటురుషట్టు గారిని ఇండియా అండరు సెక్రెటరి గానియమించిరి.

లంకాషైరు దిగుమతులు పన్నుల హెచ్చించుటవలన కలుగు నష్టములు

లంకాషైరు నుండి భారత దేశమునకు దిగుమతి యగు నూలు సరకుల పైదిగుమతి పన్ను హెచ్చించుటచే దాని వలన లంకాషైరు పరిశ్రమల కట్టి చిక్కులుండునని కామన్సు సభలో హోకింగు గారడుగ భారత దేశములో మన ఐర్లశము హెచ్చుటకు తగ్గుటకు పన్నులేగాక ఇతర కారణములు గూడ యుండుటచే ఈ దిగుమతి పన్నులు హెచ్చుటచే కలుగు పన్నులవిషయమై లంకాషైరు పరిశ్రమ లేమగునది చెలుపజాలనని విలియం వ్రాహాము గారు ప్రత్యుత్తరమునిచ్చిరి

అదిహిందూ కులపంచాయతి సదరుసభ

ఈసఫ్ (౨౦,౯,౩౦) తేదిన మీర్ చౌకలో డాక్టరు నరసింహులు. సుబేదార్ నాగేశమయ్య సార్జెంటు వీ. జరు చెన్నకేశ్వర్, సర్దార్ మర్గయ్య హెచ్ నారిసేటరు, సంపతి లక్ష్మయ్య సర్ పంచులు ఆధిపత్యమున ప్రధానులు, ప్రతినిధులు కులజాయక సహాయవాదులు మరియు, కులబాంధవుల సమావేశము జరుపబడెను.

,,వధూవరుల వివాహానంతరము వరుపు చనిపోయినచో, స్త్రీధనము పురుషధనము యిరువర్గ వారసులు వాపసు తీసుకొను కులనియమ పద్ధతి వాడుకలో నున్నదా? లేదా? అను విషయముపై పెద్దలు ఆలోచించిరి"

సనాతనమునుండి ఆదిహిందు జాతిలో యిట్టి పద్ధతి వాడుకలో నున్నదనియు యిచ్చు పుచ్చుకొనుచున్న వారెందరో గలరనియు తమ తమ నిజాభిప్రాయము సాక్ష్యములు వెల్లడించి తీర్మాన పత్రికపై సంతకములు చేసిరి. లిదవంతర ... సర్వసమ్మతులతో విధివరకు స్థాపించబడిన గ్రామ పంచాయతి సభల అధికారుల నూతన, యెన్నికలు జరుగవలెననియు, కులకట్టు బాటు సక్రమముగా జరుగునట్లు చేయవలెనని ఏకగ్రీవముగా నంగీకరించబడి సభ చాలించబడెను

ఇట్లు సెక్రటరి
అదిహిందూ కులపంచాయతి
సదరు మహాసభ హైద్రాబాదు.

మేజిస్ట్రేటు ఆర్డరా లేక జైలుఅధికారిదా!

వదిగొప్ప

శ్రీయుతులు మతంశాలకు బ్రహ్మణ్యాగుప్త, చిక్కని వెంకటరత్నం పంతులు గారలకు మేజిస్ట్రేటు "బి" తరగతుల నిచ్చినను జైలు అధికారులు "సి" తరగతిలో నెయుంచరని తెలియు చున్నది.

రాజమహేంద్రవరము ప్రజలు గరర శెక్షను ధిక్కరించుట

రాజమహేంద్రవరముపై ప్రయోగింప బడిన గరర శెక్షను శ్రీయుతులు ముత్యాలరావు, ఎస్. వి. ఉమామహేశ్వరరావు, వెంకటరాజు గారలు ధిక్కరించిరి. శ్రీయుత ముత్యాలరావు గారు అరెస్టుచేయబడి రిమాండులో నుంచ బడియున్నారు.

దేశభక్త కొండా వెంకటప్పయ్యగారు కన్నమూరునం దున్నారు

సుప్రసిద్ధ ఆంధ్రదేశ నాయకులగు దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు, మద్దూరి అన్నపూర్ణయ్య, టంగటూరి హనుమంతరావు, డాక్టర్ నటరాజన్ గారలు కన్నమూరుకు మార్చబడిరని ఒక విలేఖరి వ్రాయుచున్నాడు.

గంపలగూడెం శిక్షలు

జూను ౧౧ వ తేదీన అరెస్టు కాబడిన ౨౦ మంది వలంటీరులు ఉయ్యూరు మేజిస్ట్రేటుచేత విచారింపబడి రెండేండ్ల కఠినశిక్ష ననుభవింప కారాగారమున కేగిరి

కాకినాడ సత్యాగ్రహులు ఏలూరు విచ్చేసిరి.

జూన్ 15 కాకినాడలో సత్యాగ్రహ శిబిరమును ముట్టడించి పోలీసువారు సత్యాగ్రహ దళమును విడగొట్టినందున అందులో 7 గురు సత్యాగ్రహ వలంటీర్లు నిన్నటి దినము ఏలూరు వచ్చి చేరిరని ఒక విలేఖరి వ్రాయుచున్నాడు.

సైమను నివేదిక

సైమను సప్త ఋషుల నివేదిక పెండిన భాగము హిందూ దేశము చేరినది కాని ఇది 24 వ తేది వరకు బహిరంగ పరచబడదు.

సైమనుగారి శరీరస్థితి చెడినది

సర్ జాన్ సైమన్ గారికి జలుబుచేసి కొంత శరీరస్థితి చెడినదని రాయిటరువార్తలు తెలుపు చున్నవి.

గ్రామ సమాచారములు
District News

పెద్దగుండవెల్లి

(ఒక విలేకరి)

ఈ గ్రామము సిద్దిపేట తాలూకాలో చేరినది. వృష్టి లేనందున నాటనుండి ౨-౩ వర్షములు లేనివని రైతులను క్షామములో లేమ తెమచేసుకొను చున్నారు, ఈ సంవత్సరము మంచి పంటలు పండగలవని నొకరి కొకరు చెప్పుకొనుచున్నారు.

పాఠశాల

సర్కారి వారిచే లోకల్ ఫండు పాఠశాల నియమింప బడి సుమారు పన్నెండు సంవత్సరములు జరిగెను రిజస్టరు లో ౬౦) పిల్లలుగలరు ప్రతిరోజు (30) పైగా వచ్చుచున్నారు. ఇందులో ముగ్గురు బాలికలు కూడ వచ్చుచున్నారు (మ॥ రా॥ రాంకిషన్ రావు గారి ఇద్దరు కొమార్తెలును, నొకమనురాలు) పాఠశాలలో సక్రమ పద్ధతి చదువు చెప్పబడు చున్నది. కొన్ని ప్రజలయందు సత్సాహము లేదు

పత్రికలు.

ఇచ్చట ప్రజలకు పత్రిక యనగ నేమో తెలియని వారున్నారు పత్రిక తెప్పించు కొరకై నొకవాడు మిత్రుల కావించి కొంత చందా పోగుచేసిరి

ఆదినారాయణ గారు తమస్వంతముగా గోలకొండ పత్రిక ఆరుమాసములు కొరకు చందా మనియార్డరు చేసినారు. ఇంతలో నే రాగలదు. గ్రామములో వైశ్యులు అతదితరులు ముఖ్యముగా మ॥ రా॥ రామిరెడ్డి కొత్వాలు గారు ధనాఢ్యులు కాని యేమిలాభము „రాజుల పెసరాడ్లసాల" ను సామెత్తను పరిచినారు. గ్రామములో పురపాలక పారిశుద్ధ్యమేమి లేదు. ఎక్కడ జూచిన పెంటలు. మోరీలు చూడిన సహ్యము పడెలు పట్వారీలు శ్రద్ధవహించుతురు గాత

పద్మశాలీయులు

సుమారు ౧౫ ఇండ్లుగలవు కాని మొన్నటి వరకు వారు షోలాపురములో పనిచేయుచుండిరి. ఇప్పుడక్కడ కొట్లాట జరుగుట చేమళ్లీ తమ తమ గృహములకు విచ్చేసినారు. పత్రికల విషయమై నొకవాడు విచారించగా మొగ్గముకు పండనాలు యిచ్చేకొరకు వాయిదా చేసియున్నారు. వాయిదా ప్రకారం చెల్లించ గలరని నమ్మచున్నాను ఇది ఇతరులకు ఆదర్శముగా నుండ దగినది. ఇందరిలో నొకడు మాత్రము అప్పుడప్పుడు శుద్ధఖద్దరు నేయుచునాడు.

డాకూరు.

గ్రంథాలయమును జూచి) బ్రహ్మశ్రీ పేరిమిట్టి సూర్య నవారి కామము:— } నారాయణ శాస్త్రిగారు......

గ్రంథాలయము శ్రీ సచ్చిదానందాంధ్రగ్రంథాలయము, డాకూరు అందోలు తాలుకా.

౧౯. వ తేది షష్ఠీ_నాటి సాయంత్రమునేను గ్రంథాలయమును జూచితిని ఈ గ్రామము న నీటి వంటను స్థాపింపం జేసిపని జరిపించుచున్న శ్రీయుతులు నారాయణ రెడ్డి సిద్ధిపేట వ్యవసాయ యొక్కయు, నేతస్వస్థ వ్యక్తులయుద్దారికి తియ్యంటి గృహము నందే యీ గ్రంథము కల్పించినవారు. రా. రా. శ్రీ గుండేరావు దేశపాండ్యా గారి విద్యార్థి మాన మెంతయు ప్రశంసనీయము గ్రంథాలయము స్థాపింపబడి నాల్గు సంవత్సరములయినను దగినంతయు భివృద్ధి నొందకుండుట యిట్టి పెద్దగ్రామము (౨౦౦౦) జ సంఖ్యగలదైనకే మాత్రము తగిన దాతలు గారు ప్రముఖులైన గ్రామస్థులంతయు లేనంత ప్రకాశకుండుట యిందుకు కారణము. గ్రంథాలయ మాధ్యక్ష్యునకు మొత్తము వారికి సవరించి పని చేయ బడుచున్నది నాటకపాట కోటీశ్వరులు సూచింతును

ఇప్పటికి ... పంచాంగముల సందర్భముల గ్రంథాలయ సాఫల్యమునకై యింతవరకు వెచ్చించి భోగి స్త్రీలకు నాను కలిపించిదనుము విద్యా సంఘపోషకులు భివృద్ధియందు కొండరైన గ్రంథాలయ ప్రత్యేకముగ జేపుట

ఇంతవరకు పంటకాలమున కల్లుటలను గ్రంథాలయము నకు కొంత మేర క్షేత్రమును దెచ్చెంచుట. యీ స్థానము సమ్మతి పై మాకు మార్చు కొనవచ్చును.

మూడవది గ్రంథాలయము నం బ్రజల కాసక్తి గలుగు నట్లు విద్యాధికులైన శ్రీయుత మరం సిద్ధిపేరయ్య గారి వంటి వారుసతి శ్రోత్రియము పురాణాంతర్గత కథావళిని ధారము జేసికొని ప్రస్తుతాంశ శ్రీమనుసరణ కాలము గల్గజేయుట.

కీర్తనముగనే సంస్థయొక్క వార్షిక కోత్సవము విశేష వంతముగ జేసిన దూర దూరములయందు సంశయముతో దీనిని దిలకింప వారు వింతువార్తలను మరనినమ్ము చున్నాను. విధేయుండు,

మిర్యాలగూడెము

పత్రికసంఘము

(స్వకీయవిలేఖరి)

స్థానిక విశ్వకర్మ సంఘాధ్యక్షులగు శ్రీయుత నారు వెంకట్రామయ్యగారు ౧౩ వ అమర్దాదు మంగళవారము రాత్రి ౧౦ గంటలకు కాలధర్మము నొందిరి. ౧౪ వ అమర్దాదు గోజాలిరు నగరి రామస్వామి గారి అధ్యక్షత క్రింద సభజరిపి వారి ఆకాల మరణమునకు చింతిల్లుచు తీర్మానింపబడె తిరిగి ౨౦ వ అమర్దాదు రోజు పత్రిక సంఘాధ్యక్షుల యెన్నిక జరుగ గలదు.

జాబులు

శ్రీకృష్ణ దేవరాయాంధ్రభాషానిలయము గౌ. కార్యదర్శిగారికి

ఆర్యవర్యా,

మీ గ్రంథాలయము యందు సభలు జరుగు సమయ మున స్త్రీలు వారికి ప్రత్యేకముగా నిర్మింప బడిన బాల్కనీ పై కూర్చుండుట ఇట్టివీరికి బాల్కనీ పైన చల్లని గాలిరాకపుట కష్టమని యెంచి ధర్మవీర వామన నాయకు గారును, వెంకటచలం గారును రెండుఫంకాల (Elec tric fan)నిచ్చుటకు వాగ్దానము చేసి యుండి. అందొకటి మాత్రమే గ్రంథాలయము నకొసగ బడినదని ఇటీవల నాకు తెలిసెను, కాని ఆఫంకాను స్త్రీలయొద్ద యుంచక సభకు అధ్యక్షులగు వారి యొద్ద యుంచుట యేటిన్యాయమో తెలియదు పురుషుల కొరకై గదా పైపత్యేకముగా ఫంకా అమర్చ బడియున్న పుడు స్త్రీల యొద్ద ఫంకావేలి యుంచగూడదు గ్రంథాలయ కార్యదర్శి గారు ఈ విషయమై ఆలో చింతురుగాక.

ఒక సోదరి

గోలకొండ పత్రిక

ఏజంట్లు

1 బి. ఎన్. సెట్టి అండుకో రెసిడెన్సిబజారు
2 నా. గౌరీశంకరవర్మ ,,
3 కాళిదాసు బి పురోహిత్ ,,
4 డి. యస్. మెహతా } గౌలిగూడ
పత్తర్ మసీదు ఎదుట

దిన్షా అండు కో

౧౪౭ అపోలో స్ట్రీటు బొంబాయి

మ్యాగనటో కోషన్ యింజనుల విక్రయించుచు జెంది రా? అనుగ్రహించి మమ్ములవిచారించుడు. డిజల్ పోర్టబుల్ స్టార్టు హార్సులు యింజనులు మీ కష్టము తీర్చెదిక అధికమైన పని యగును

ప్రతిజిల్లాలో యేజంట్లు కావలయును.

Dinshaw & Co Bombay

వైష్ణవులకు ముఖ్యపారాయణ గ్రంథము

కృష్ణా నందలహరి సంస్కృత శ్లోకములతో శ్రీ శ్రీ శ్రీ వాసుదేవానందసరస్వతీస్వాములుంగారు రచించియున్నారు

ఇది ప్రాచీన గ్రంథము

ఈ శ్లోకములను మేము అచ్చువేయించియున్నారము వీనికి తెనుగు పద్యముల తర్జుమానుకూడ చేయించి యున్నాము. సుప్రసిద్ధ పండితులును ఉభయ భాషా నిపుణులునగు బ్రహ్మశ్రీ పి. సూర్యనారాయణ శాస్త్రులవారు ఈ పద్యములను రచించినారు శ్లోకములను పద్యములును నొకచో చేర్చి ముద్రించినాము.

కొలది ప్రతులు మాత్రమే

వెల. ౦-౨-౬.

విలయువారు వెంటనే ౦-౩-౬ టప్పాటికెట్లు (స్టాంపులు), పంపిన వారికీ గ్రంథమును బుక్కుపోస్టుద్వారా పంపుదుము

గోలకొండ పత్రికా కార్యాలయము

త్రూపుబజారు దక్షిణ హైద్రాబాద

ప్రకటన

పలువిధములైన చీని సామానులు, కర్ర సామానులు, గ్లాసు సామానులు బల్లలు, కుర్చీలు మొదలగునవి కాకయితర వస్తువుల వేలము వేయు నేర్పాటు చేసినారము. ఇంతియేగాక తోటలు, ఇండ్లు, మున్నగు వాటిని విక్రయించి ఇవ్వగలము. పలువురు కోరుట చేవారి సౌకర్యార్థమై రెసిడెన్సి రోడ్డులోని ప్రాహాబు ప్రజర్సు మోటారు ఏజంట్ల గృహమువద్ద, అనగా ఎక్సెల్సి యార్ సినిమా సమీపమున మాశాఖ నేర్పాటు చేసినారము పలురకముల సామానులు గొనదలచి నచో మా ఆఫీసునకు దయచేయుడు.

అండు కంపెనీ రహీమ్ ఖాన్

సైఫాబాదు, రెసిడెన్సి రోడ్డు హైద్రాబాద దక్కన్,

18-6.30
17-6-30 Rahim Baksh Khan & Co.

DECCAN HAIR OIL

దక్కన్ హెరాయిల్ కంపెనీ హైదరాబాదు

దేశమునందు తలమానెల జేయు ప్రారంభించిన పరిశ్రమాలయ మిదియే మొట్టమొదటిది.

, ఈ పరిశ్రమాలయము నందీ వస్తువులు తయారు చేయబడినవి.

దక్కన్ హెరాయిల్ ... దక్కన్ హెరాయిల్ ... దక్కన్ బ్రిలియంటాయిన్ ... దక్కన్ ...

కస్తూరి దేశీయ అత్తరు ... దేశీయ అత్తరు ... దేశీయ అత్తరు ...

... ఇంగ్లీషు ... ఇంగ్లీషు ...

మా కంపెని వస్తువులు కొనవచ్చును ... మా కంపెని ...

మా నుండియు గూడా ఆర్డరుల సప్లయి చేయబడును.

కావలెను.

నిజాం రాష్ట్రము లోని ఆంధ్ర జిల్లాలలో పర్యటనము సల్పుచువిద్యా వైజ్ఞానిక విషయములం దుపన్యసించుటకు సమర్థుడైన ప్రచారకుడు కావలసియున్నాడు. ఉర్దూ తెనుగు రెండును బాగుగ వచ్చియుండవలెను. అభ్యర్థులు "కేంద్ర సంఘ కార్యదర్శి, ఆంధ్రకుటీరము, రెసిడెన్సిబజారు, హైదరాబాదు" అను చిరునామాకు దరఖాస్తులు పంపుకొనవలెను.

గోలకొండ పత్రిక
ట్రూపు బజారు హైదరాబాదు దక్కన్.

సంవత్సరము చందా

సంవత్సరము చందా	రు. ౭—౦—౦
అర్ధ ,, ,,	౩—౧౨—౦
విడి పత్రిక	౦—౧—౪

Printed and Published by G. Ramakrishna Reddy Golkonda Power Press, Hyderabad, Dn. Editor K. Balakrishna Reddy.